మాజీ జడ్పీటీసీకి పరామర్శ

మధురమ్మ మృతదేహం వద్ద నివాళుర్పిస్తున్న రోజారాధాకృష్ణశర్మ దంపతులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 14: మద్దూరు మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి తల్లి మధురమ్మ గురువారం మృతిచెందింది. శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో మధురమ్మ మృతదేహాన్ని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరంలో జరిగిన మధురమ్మ అంత్యక్రియలకు పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

భూసేకరణ వేగంగా పూర్తిచేయాలి

కలెక్టర్ మనుచౌదరి

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 14: జిల్లాలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి కేటాయించిన భూముల భూసేకరణ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులు, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కేటాయించిన మండలాల్లో భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, మండలాల వారీగా తహసీల్దార్, సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములు ఎన్నో వెరిఫై చేయాలని సూచించారు. భూసేకరణ పూర్తి కాగానే భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకు సూచించారు. కొన్ని భూముల వివరాలు పాత విధానంలో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రాలు తయారు చేసుకోవాలని, భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతలు తీసుకుంటే సులభమవుతుందన్నారు.టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో భూసేకరణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

మిరుదొడ్డిలో తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 14: విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మోడల్ స్కూల్‌లో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలు కడిగి పూజచేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తోట అంజిరెడ్డి, కానుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, ఫిబ్రవరి 14: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని చేర్యాల మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన పలువురికి మంజూరైన రూ.73వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. శభాష్‌గూడెం, ఆకునూరు, చిట్యాల, కడవేరుగు, కమలాయపల్లి, పాత దొమ్మాట, వేచరేణికి చెందిన పలువురి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలకు నీలిమా దవాఖానలో ఉచిత వైద్యం అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండటమేగాక సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కడవేరుగు మాజీ ఎంపీటీసీ గద రాజు యాదగిరి, మాజీ ఏంఏసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, లక్ష్మణ్, పెంబర్ల రాజశేఖర్, గర్నపల్లి చంద్రం, ఆరేపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

మోడల్‌హౌస్ నిర్మాణాన్ని పూర్తిచేయాలి

మాట్లాడుతున్న పీడీ దామోదర్‌రావు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 14: మద్దూరు మండల కేంద్రంలో నూతనంగా చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ పీడీ దామోదర్ రావు సూచించారు. మద్దూరులో నిర్మించతలపెట్టిన మోడల్ హౌస్ స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో 400 ఎస్ఎఫ్‌టీలో నాణ్యమైన ఇండ్లు ఎలా నిర్మించుకోవాలో ఈ హౌస్ ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నెల వ్యవధిలో ఈ హౌస్‌ను పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం ఇటీవల పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన కూటిగల్, ధర్మారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు అనిత, అశోక్ పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీఐక్య వేదిక నాయకులు

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 14: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం సహకరించాలని బీసీ ఐక్యవేదిక నాయకులు కోరారు. హుస్నాబాద్‌లో శుక్రవారం బీసీఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు జరగాలని బీసీ సంఘాలు కోరుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయానికి కేంద్రం కూడా సహకరించి బీసీలకు న్యాయం చేయాలని సంఘం నాయకులు కోరారు. సమావేశంలో సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, జేఏసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్, బీసీ ఐక్యవేదిక నియోజకవర్గ నాయకుడు మార్క అనిల్, నాయకులు జంగపల్లి అయిలయ్య, బుర్ర పరశురామ్‌గౌడ్, ముంజ శ్రీనివాస్‌గౌడ్, గాజుల భగవాన్, నాంపల్లి సమ్మయ్య, వరప్రసాద్, బైకని శ్రీనివాస్‌యాదవ్, కేశవేని రమేశ్, దాసరి శంకర్, సతీశ్, కనకయ్య పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 14: పుల్వామాలో జరిగిన దాడిని దేశం మర్చిపోలేనిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. అమర జవాన్లకు శుక్రవారం బీఆర్ఎస్ చిన్నకోడూరు మండల పక్షాన నివాళులర్పించారు.పీఏసీఎస్ చైర్మన్ బొడిగె సదానందం, శ్రీనివాస్, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్, గుజ్జ రాజు, భట్టు లింగం, కుంట వినయ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బైండ్ల సుధాకర్, కనకయ్య, సాధక్, పడిగే లింగం, శ్రీకాంత్, భాను పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

మద్దూరు (ధూళిమిట్ట), ఫిబ్రవరి 14: మద్దూరులోని రామాలయం యూత్ ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు గ్రామస్తులు నివాళులర్పించారు. మద్దూరు చౌరస్తాలోని అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్ అమరవీరుల స్తూపం వరకు గ్రామస్తులు కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ రహదారిని మళ్లించాలి

శ్రీకృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 14: కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి, మర్పడగ, జప్తి నాచారం, దుద్దెడ గ్రామాల మీదుగా వెళ్లే జాతీయ రహదారిని మళ్లించాలని ఆయా గ్రామాల రైతులు కోరారు. ఇటీవల సర్వే కోసం వచ్చిన అధికారులను రైతులు తిప్పి పంపించిన నేపథ్యంలో జప్తినాచారం గ్రామానికి శుక్రవారం నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శ్రీకృష్ణప్రసాద్ వచ్చి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భూములు ఇవ్వమని, ఆయా గ్రామాల పాత రోడ్డును జాతీయ రహదారిగా విస్తరించి వ్యవసాయ భూములను కాపాడాలని రైతులు వినతి పత్రం అందజేశారు. తోగుట సీఐ లతీఫ్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

చేర్యాల, ఫిబ్రవరి 14: మండలంలోని ముస్త్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తూ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు శుక్రవారం కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వైట్ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా ఉంటామని, పట్టుదలతో చదివి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రేపాక కుమార్, గంద్ర రవీందర్, కొంగరి కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని శిక్షించాలి

ఎంపీపీతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 14: కొండపాక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న దళితబిడ్డ నర్సింహులుపై బీజేపీ కార్యకర్తలు అసభ్యంగా దూషిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండపాక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఫ్లెక్సీలు తొలిగిస్తుండగా గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండించారు. దాడిచేసిన వారిని శిక్షించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చొప్పరి రవి, జిల్లా కమిటీ సభ్యుడు బాలనర్సయ్య, నాయకులు కొమురయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, నర్సింహులు, నారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులతో మాట్లాడుతున్న కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, ఫిబ్రవరి 14: ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలని కమిషనర్ గోల్కొండ నర్సయ్య సూచించారు. శుక్రవారం ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, నిషేధించబడిన ప్లాస్టిక్ వాడినట్లైతే సదరు ఫంక్షన్‌హాల్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలలుగా పట్టణంలో పర్యటిస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని అవగాహన కల్పించామన్నారు. ఫంక్షన్ హాల్‌లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, అందుకు కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు.

ఆయుధ పరిజ్ఞానం అవసరం

ఫైరింగ్ ప్రాక్టీస్ విధానాన్ని పరిశీలిస్తున్న సీపీ అనురాధ

నంగునూరు, ఫిబ్రవరి 14: పోలీస్ విధుల నిర్వహణ, శాంతిభద్రతల రక్షణలో సాంకేతికతతో పాటు ఆయుధ పరిజ్ఞానం అవసరం ఉంటుందని సిద్దిపేట సీపీ అనురాధ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్‌లో పోలీస్ అధికారులకు 9ఎంఎం పిస్టల్, ఇతర వెపన్‌తో ఫైరింగ్ నిర్వహించారు. ఈ ఫైరింగ్ విధానాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు సిబ్బందికి శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఆర్ఐలు విష్ణుప్రసాద్, ధరణికుమార్, రాజేశ్, కార్తీక్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థినుల ప్రతిభ

బహుమతి అందుకుంటున్న మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 14: తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ పెద్దకోడూరు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాద్ రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. పోటీలో పెద్దకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి, షార్ట్‌పుట్‌లో రెండో స్థానం, జావెలిన్‌త్రోలో రెండో స్థానంలో గెలుపొందారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను శుక్రవారం ప్రిన్సిపాల్ స్నేహలత అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతి

భాస్కర్ (ఫైల్)

చేర్యాల, ఫిబ్రవరి 14 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు భాస్కర్ ఆకస్మికంగా శుక్రవారం హైదరాబాద్‌లో మృతిచెందాడు. భాస్కర్ మృతిచెందడంతో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన సంతాప సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, జుబేదా ఎక్బాల్, యాట కనకమ్మాయాదగిరి, బూరగోని తిరుపతిగౌడ్, శివగారి అంజయ్య, పుర్మ వెంకట్‌రెడ్డి, మంచాల కొండయ్య, పచ్చిమడ్ల సిద్ధిరాములు, ఎర్రోళ్ల రామచంద్రం, బీరెడ్డి ఇన్నారెడ్డి, మధు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 14: హుస్నాబాద్‌లో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయానికి సంబంధించిన పూజ సామగ్రిని స్థానిక గీతామందిరం నుంచి శివాలయం వీధిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా మహిళలు తీసుకువచ్చారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, పారాయణం చేశారు. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు రైతుబీమా వర్తింపజేయాలి

మృతుల కుటుంబీకులతో మాట్లాడుతున్న డీబీఎఫ్ నేతలు

గజ్వేల్, ఫిబ్రవరి 14: రైతులకు అమలు చేస్తున్న రైతుబీమా పథకాన్ని కూలీలకు వర్తింపజేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గిరిపల్లిలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న బండారి మల్లయ్య, అతని కుమారుడు రవీందర్ కుటుంబ సభ్యులను డీబీఎఫ్ నేతలు పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల బాధతో తండ్రి, కొడుకులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. కూలీ కుటుంబాలకు రైతు బీమా పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పట్టభద్రుల సమస్యలపై పోరాడుతా

సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 14: పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో సమస్యలపై పోరాడుతానని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు అగ్రకులాల అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి బీసీ, ఎస్సీలను మోసం చేశాయన్నారు. సమావేశంలో రవిబాబు, రాజు, ప్రసన్న, సతీశ్, అనిల్, యాదగిరి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటానని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్ అన్నారు. పలు ఉపాధ్యాయ సంఘాలు, పట్టభద్రులు శుక్రవారం ఆయనకు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంతోష్, భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉదమ్యకారులు, నిరుపేదలకు ఉచిత న్యాయసేవలు అందించి గొప్ప వ్యక్తిత్వం రవీందర్ సొంతమన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్, పట్టభద్రులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ నీటి ప్రవాహానికి ధ్వంసమైన రోడ్డు

నీటి ప్రవాహ ఉధృతితో ధ్వంసమైన దుబ్బాక –మల్లాయిపల్లి రోడ్డు

దుబ్బాక, ఫిబ్రవరి 14: మల్లన్నసాగర్ 4 ఎల్ డిస్ట్రిబ్యూటర్ ద్వారా విడుదల చేసిన నీటి ప్రవాహంతో దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుబ్బాక–మల్లాయిపల్లి రోడ్డు ధ్వంసమైంది. శుక్రవారం ఉదయం దుబ్బాక–మల్లాయిపల్లి మధ్య ఉన్న ఉపకాల్వకు గండిపడింది. పక్కనే ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతోపాటు పక్కన ఉన్న పంటపొలాల్లోకి నీరు ప్రవహించడంతో పొలాలు నీట మునిగాయి. స్థానికుల సమాచారంతో నీటిపారుదల శాఖ డీఈ శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మల్లన్నసాగర్ వద్ద నీటి ప్రవాహాన్ని నిలిపివేసి చర్యలు చేపట్టారు. దుబ్బాక–మల్లాయిపల్లి రోడ్డుగుండా ప్రయాణికులు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ వచ్చినా ప్రయోజనం లేదాయే

వైకుంఠధామంలో భీష్మాచారి మృతదేహంతో కుటుంబ సభ్యులు

గజ్వేల్, ఫిబ్రవరి 14: పట్టణ పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంగాపూర్ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఏడాదిన్నర క్రితమే లక్కీ డ్రా పద్ధతిలో రెవెన్యూ అధికారులు అర్హులను ఎంపిక చేశారు. అర్హులను ఎంపిన చేసిన అధికారులు వారికి ఇండ్లు చూపించకపోవడంతో పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదు. గజ్వేల్ పట్టణానికి చెందిన తంగెళ్లపల్లి భీష్మాచారి అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. అతడికి సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లోనే నివాసముంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అనారోగ్యంతో భీష్మాచారి మృతిచెందడంతో దహన సంస్కారాలు చేసేందుకు అద్దె ఇంటి యజమాని ఒప్పుకోలేదు. దీంతో వైకుంఠధామంలోని రేకుల షెడ్‌లో మృతదేహాన్ని ఉంచి కార్యక్రమాలు పూర్తి చేశారు. భీష్మాచారి కుటుంబ పరిస్థితి అధికారులకు తెలిపినా ఏమీ చేయలేకపోయారు. చివరకు అంత్యక్రియల కోసం చందాలు వేసుకొని పూర్తిచేశారు.

రిజర్వాయర్లు నింపి పంటలు కాపాడాలి

చేర్యాల, ఫిబ్రవరి14: జనగామ నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లు, చెరువులు నింపి పంటలను కాపాడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా గండిరామారం, బొమ్మకూరు, కన్నెబోయిన గూడెం, వెల్దండ, లద్నూర్, తపాస్‌పల్లి రిజర్వాయర్లను నింపి జనగామ నియోజకవర్గంలోని ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యాసంగి సీజన్ ప్రారంభమై సాగునీటి కోసం రైతులు తండ్లాడుతుంటే అధికారులు, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. వెంటనే అన్ని పంపులు, మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువులను నింపి పంటలను కాపాడాలని రైతుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడుతామని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

కాసులాబాద్‌లో స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

చేర్యాల: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 14: విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి మన్ననలు పొందారు. శుక్రవారం మండలంలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో..

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 14: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో సత్తయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగాటం ప్రాథమిక పాఠశాలలో..

గజ్వేల్, ఫిబ్రవరి 14: మండల పరిధిలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ హెచ్ఎం సుగుణాకర్, స్థానిక పాఠశాల హెచ్ఎంలు శ్రీధర్‌రెడ్డి, సంతోష్, ఉపాధ్యాయులు శేఖర్, యాదకృష్ణ హాజరయ్యారు.

బద్దిపడగ ప్రాథమిక పాఠశాలలో..

నంగునూరు, ఫిబ్రవరి 14: మండలంలోని బద్దిపడగ ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఐదోతరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రకాంత్, మంగ, రవళి పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి–పెద్దరాజుపేటలో..

చేర్యాల, ఫిబ్రవరి 14 : నేటి బాలలే రేపటి పౌరులని మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి–పెద్దరాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి తాటికొండ వెంకటేశ్వర్లు, పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి మార్కులు పొందవచ్చు

మర్కుక్, ఫిబ్రవరి 14: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి మార్కులు పొందవచ్చని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి టెన్త్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌రెడ